క్లుప్తంగా

రాఘవాపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలి


సంతకాలు సేకరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్‌: జిల్లా కేంద్రంగా ఏర్పాటైన పెద్దపల్లికి బైపాస్‌రోడ్డును మంజూరు చేయాలని, ఇప్పటికే రైల్వేస్టేషన్‌, పీహెచ్‌సీ ఉన్న రాఘవాపూర్‌ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్‌ చేశారు. స్థానిక బస్టాండ్‌ ప్రాంతంలో ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. రోజురోజుకూ వాహనాలరద్దీ పెరిగి పట్టణంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాయకులు చిలారపు పర్వతాలు, శ్రీమాన్‌, రవి, సురేందర్‌, సదానందం, మస్రత్‌ తదితరులు వాపోయారు. పట్టణశివారు నుంచి బైపాస్‌ రోడ్డు నిర్మించి భారీ వాహనాలను మళ్లించాలన్నారు. అలాగే రాఘవాపూర్‌ రైల్వేస్టేషన్‌, పీహెచ్‌సీ ఉండడమే కాకుండా జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, ఈ క్రమంలోనే రాఘవాపూర్‌ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌, సతీశ్‌ ఉన్నారు.

ఆషాఢమాస బోనాలు

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఆదివారం ఆషాఢ మాస బోనాలు నిర్వహించారు. సర్పంచ్‌ సింగిరెడ్డి ఎల్లవ్వ, గర్రం మల్లారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా బంద్‌ విజయవంతం చేయాలి

సుల్తానాబాద్‌: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్‌ చేస్తూ సోమవారం ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా బంద్‌ విజయవంతం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌ అజయ్‌ కోరారు. సుల్తానాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, మూసివేసిన 8624 ప్రభుత్వ పాఠశాలలను పునప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను పటిష్టం చేయాలన్నారు. గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజల్లో మహిళలు

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని సాంబ శివాలయంలో ఆదివారం పూజారి రమేశ్‌ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థికి అభినందనలు

ఓదెల: మండలంలోని కనగర్తికి చెందిన చిటికేసి రిషిక్‌ చొప్పదండిలోని నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. ఇదే గ్రామంలో శ్రీశాంతినికేతన్‌ పాఠశాలలో 5వ తరగతి చదివిన రిషిక్‌ నవోదయ పాఠశాల ప్రవేశం కోసం పరీక్ష రాశారు. ఆరో తరగతిలో ప్రవేశం కొరకు ఎంపికయ్యారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోలేటి రమేశ్‌, కార్యదర్శి అల్లెంకి లింగమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు యాంసాని కృష్ణమూర్తి, కాల్వశ్రీరాంపూర్‌ మండల అధ్యక్షుడు రాఘవులు అభినందించారు. శాంతినికేతన్‌ పాఠశాల కరస్పాండెంట్‌ సతీశ్‌కుమార్‌, విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత


సాయం అందజేస్తున్న మిత్రబృందం

జూలపల్లి: మండలంలోని కాచాపూర్‌కు చెందిన తోటపెల్లి సంజీవ్‌, గండు సంజీవ్‌ తండ్రి పాపయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి మిత్రులు ఆర్థికసాయం అందజేశారు. 1998–99లో పదో తరగతి చదివిన మిత్రులు కలిసి తోటపెల్లి సంజీవ్‌ కుటుంబానికి రూ.12వేలు, సంజీవ్‌ కుటుంబ సభ్యులకు రూ.6వేలు అందజేశారు.

పరామర్శ

కమాన్‌పూర్‌(రామగిరి): బీఆర్‌ఎస్‌ రామగిరి మండల యూత్‌ అధ్యక్షుడు గ్యారబోయిన నరేశ్‌ మృతి పార్టీకి తీరని లోటని జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధు అన్నారు. రత్నాపూర్‌ గ్రామ పరిధిలోని రాంనగర్‌లో ఆదివారం నరేశ్‌ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

సేవే పరమావధిగా సీతారామ సేవా సమితి

- వాట్సాప్‌ గ్రూప్‌ ద్వారా సహాయ కార్యక్రమాలు
- నెలనెలా డబ్బుల సేకరణ
- ఆపదలో ఉన్నవారికి నేరుగా సాయం అందజేత


నిత్యావసరాలు అందజేస్తున్న సమితి సభ్యులు(ఫైల్‌)



దుస్తులు అందజేస్తున్న సీతారామ సేవా సమితి (ఫైల్‌)

జ్యోతినగర్‌: ఇతరులకు సేవ చేయాలనే సంకల్పం వారిది. ఆపదలో ఉన్నవారికి సహాయ కార్యక్రమాలు చేయాలన్న ఉద్దేశంతో వాట్సాప్‌ గ్రూప్‌ ఏర్పాటు చేసుకుని నెలనెలా డబ్బులు సేకరించి నెలలో రెండు సేవా కార్యక్రమాలు అందిస్తోంది సీతారామ సేవా సమితి.

ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన గోలివాడ చంద్రకళ మహిళా మండలి సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకంగా ఉండి పలు సేవలు అందిస్తోంది. దీంతో పాటు తన మదిలో మెదిలిన ఆలోచనలను తన మిత్రులు, శ్రేయాభిలాషులకు తెలియజేసి సీతారామ సేవా సమితి పేరుతో వాట్సాప్‌ గ్రూప్‌ క్రియేట్‌ చేసింది. గ్రూప్‌లో ఉన్నవారు ప్రతినెలా ఒక్కో సభ్యుడు రూ.100 ఫోన్‌ పే ద్వారా గానీ నగదు రూపంలో గానీ చెల్లించాలి. డబ్బులు జమ కాగానే అందరూ కలిసి గ్రూప్‌లో చర్చించుకుని ఆపన్నహస్తం కోసం ఎదురుచూసే వారి సమాచారం తెలుసుకుని ఇంటికి వెళ్లి నేరుగా సాయం అందజేస్తున్నారు.

సమితి ఆవిర్భావం..

2023 ఫిబ్రవరి 19న సీతారామ సేవా సమితి వాట్సాప్‌ గ్రూప్‌ సేవా కార్యక్రమాలపై పరిచయస్తులతో చర్చించి ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గ్రూపులో 72 మంది సభ్యులుగా ఉన్నారు.

ఇప్పటివరకు చేసిన సేవా కార్యక్రమాలు..

- న్యూపీకే రామయ్యకాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.5వేల విలువ గల స్టీల్‌ ప్లేట్స్‌, వాటర్‌ బాటిల్స్‌ అందజేత.
- గౌతమినగర్‌లోని ప్రజా పాఠశాల అభివృద్ధికి రూ.5వేలు అందజేత.
- అంతర్గాం మండలం పొట్యాలలోని అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్‌ ఫ్యాన్‌, స్టీల్‌ ప్లేట్స్‌ అందజేత.
- ఎల్కలపల్లి గేట్‌ ఏరియాలో గ్యాస్‌ సిలిండర్‌ పేలి భార్య, భర్త మృతి చెందగా వారి కుటుంబానికి రూ.5వేల విలువ గల నిత్యావసరాలు అందజేశారు.
- రామగుండంలోని తబితా ఆశ్రమంలోని పిల్లలకు రూ.7వేల విలువ గల దుస్తులు పంపిణీ.
- న్యూపీకే రామయ్యకాలనీలోని మేషన్‌ కోడూరి రమేశ్‌ కుటుంబానికి రూ.3వేల విలువ గల నిత్యావసర వస్తువులు అందజేత.
- మల్కాపూర్‌ గ్రామంలోని నిరుపేద మహిళ ఓడ సుజాతకు రూ.5వేల నగదును ఇంటి మరమ్మతుకు అందించారు.
- చైతన్యపురి కాలనీలోని గాజుల ప్రశాంత్‌ కుటుంబానికి రూ.5వేల విలువ గల నిత్యావసర వస్తువులు అందజేత.

నేరుగా సాయం


నిరుపేదలకు సేవ చేయాలని మిత్రులతో చర్చించి సీతారామ సేవా సమితి వాట్సాప్‌ గ్రూప్‌ క్రియేట్‌ ఏర్పాటు చేశాం. ప్రతినెలా సభ్యులు అందించిన రూ.100 జమ చేసి నిరుపేద కుటుంబాన్ని గుర్తించి నేరుగా వారి వద్దకు వెళ్లి సాయం అందిస్తున్నాం.

– గోలివాడ చంద్రకళ, అధ్యక్షురాలు,సేవా సమితి వాట్సాప్‌ గ్రూప్‌

వాట్సాప్‌ గ్రూప్‌ మంచి వేదిక


గ్రూపులోని సభ్యులందరూ అందించిన నగదును పేదవారికి అందిస్తున్నాం. సమావేశం కాకుండా అందరం గ్రూపులోనే చర్చించుకుంటున్నాం. దీంతో సమయం వృథా కాకుండా సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు వాట్సాప్‌ గ్రూప్‌ మంచి వేదికగా నిలిచింది.

– కంది సుజాత, ఉపాధ్యక్షురాలు

నెలలో రెండు కార్యక్రమాలు


గ్రూపు సభ్యులు ప్రతినెలా అందించిన నగదు జమ చేసిన తర్వాత వాటిని పేదవారికి అవసరం ఎంత ఉంది అని చర్చించుకుని ఒక్కో నెలలో రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. వాట్సాప్‌ ద్వారా నిరుపేదలకు సేవ చేసే అవకాశం కలిగింది.

– వనజ, కోశాధికారి

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి


నూతన కమిటీని అభినందిస్తున్న నాయకులు

ఓదెల: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోలేటి రమేశ్‌, కార్యదర్శి అల్లెంకి లింగమూర్తి అన్నారు. మండలంలోని పొత్కపల్లి శివాలయంలో ఆదివారం ఆర్యవైశ్యసంఘ సమావేశం జరిగింది. ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలని త్వరలో కలెక్టర్‌, ప్రజాప్రతినిధులకు వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు యాంసాని కృష్ణమూర్తి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌ మండలాల అధ్యక్షులు చిటికేసి సతీశ్‌, యాంసాని రాఘవులు, మండల కార్యదర్శి కోలేటి అశోక్‌, సంఘం నాయకులు పుల్లూరి రాంబాబు, ఇరుకుల్ల శ్రీనివాస్‌, పుల్లూరి ప్రసాద్‌, గర్రెపల్లి శ్రీనివాస్‌, ఉప్పుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా సతీశ్‌

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా కనగర్తికి చెందిన చిటికేసి సతీశ్‌కుమార్‌, యూత్‌ అధ్యక్షుడిగా పొత్కపల్లికి చెందిన పుల్లూరి పృథ్వీరాజ్‌, కార్యదర్శిగా సముద్రాల నవీన్‌, జిల్లా ఉపాధ్యక్షుడిగా కొలనూర్‌ గ్రామానికి చెందిన యాంసాని కృష్ణమూర్తి ఎన్నికై నట్లు జిల్లా అధ్యక్షుడు కోలేటి రమేశ్‌, కార్యదర్శి అల్లెంకి లింగమూర్తి ప్రకటించారు. అనంతరం వారిని సన్మానించారు.

గజ్జెల స్వామిపై అధిష్టానానికి ఫిర్యాదు

ధర్మారం: నియోజకవర్గంలో కాంగ్రెస్‌ పార్టీని బలహీనపరిచేలా వ్యవహరిస్తున్న పార్టీ నాయకుడు గజ్జెల స్వామిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌ తెలిపారు. ధర్మారంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్‌ పార్టీ బ్లాక్‌2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన గజ్జెల స్వామి గ్రూప్‌ రాజకీయాలకు పాల్పడుతూ తమకు సమాచారం ఇవ్వకుండా మండలంలో పర్యటిస్తూ పార్టీని బలహీన పరుస్తున్నారని ఆరోపించారు. గజ్జెల స్వామిపై ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఫిర్యాదు కాపీని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీకి పంపిస్తామన్నారు. సమావేశంలో మండల యూత్‌ అధ్యక్షుడు గందం మహిపాల్‌, బీసీ సెల్‌ మండల అధ్యక్షుడు మోటపలుకుల అశోక్‌, నాయకులు కాంపెల్లి రాజేశం, ఎదుల్ల అంజయ్య, పోల్‌దాసరి సంతోష్‌, మహమ్మద్‌ అష్రాఫ్‌, మోటపల్లి నరేశ్‌, వేల్పుల శంకర్‌, గుర్రం రాజేశం తుమ్మ నరేశ్‌ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦సమస్యల పరిష్కారానికి కృషి

సుల్తానాబాద్‌రూరల్‌: ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ ఆధ్వర్యంలో కృషి చేస్తామని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌ మండలం గర్రెపల్లి గ్రామంలో ఆదివారం బ్రేక్‌ ఫాస్ట్‌ విత్‌ జీఎస్సార్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో కలిసి అల్పాహారం తిన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని గ్రామాల్లో బ్రేక్‌ ఫాస్ట్‌ విత్‌ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్న, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మహేశ్‌గౌడ్‌, నాయకులు శ్రీనివాస్‌, హరీశ్‌, రాం, అనిల్‌, రాకేశ్‌ ఉన్నారు.

✦ఉచిత వైద్య శిబిరం

మంథని: మండలంలోని గుంజపడుగులో ఇండియన్‌ మెడికల్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్‌ కుంట రాజు, ఎంపీటీసీ ఊదరి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ శంకర్‌, మాజీ సర్పంచ్‌ రమేశ్‌ తదితరులు ఉన్నారు.

✦రత్నాపూర్‌లో ఉపాధిహామీ గ్రామసభ

కమాన్‌పూర్‌(రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్‌ గ్రామంలో ఆదివారం ఉపాధిహామీ గ్రామసభను నిర్వహించారు. ఉపాధిహామీలో చేపట్టిన పనులపై నాలుగు రోజులుగా సామాజిక తనిఖీ బృందం పరిశీలించారు. గ్రామ పరిధిలో ఉపాధిహామీలో రూ.80లక్షల ఎర్త్‌ పనులు, రూ.26లక్షల మెటీరియల్‌ చేపట్టగా జరిగిన పనులపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్‌ పల్లె ప్రతిమ, ఉపాధిహామీ అధికారి శరత్‌, ఎస్‌ఆర్పీ భగవత్‌, డీఆర్పీ రాజు, ఫీల్డ్‌ అసిస్టెంట్‌ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రమ్య పాల్గొన్నారు.

✦నియామకం

మంథని: ముదిరాజ్‌ మహాసభ మంథని మండల కన్వీనర్‌గా ఊదరి మల్లేశ్‌ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి అట్టెం రాజు నియామక పత్రం అందించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

✦ప్రశ్నించేవారిపై దాడులు చేస్తారా?

పెద్దపల్లిరూరల్‌: ప్రశ్నించే వారిని అణిచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని ముదిరాజ్‌ సంఘ నాయకులు కందుల సదానందం ఆరోపించారు. పెద్దపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఛానల్‌లో కెమెరాగా పనిచేస్తున్న అజయ్‌పై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన దాడిని ఖండించారు. నాయకులు వినయ్‌, శ్రీనివాస్‌, సతీశ్‌, పోచాలు, వినయ్‌, రాజేందర్‌, అంజి, సంతోష్‌ ఉన్నారు.

✦మాల సంఘం అధ్యక్షుడిగా నర్సయ్య

కమాన్‌పూర్‌(రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్‌ గ్రామ మాల సంఘం అధ్యక్షుడిగా ముడుసు నర్సయ్యను ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసుకున్న కుల సంఘ సమావేశంలో నర్సయ్యను అధ్యకుడిగా ఎన్నుకున్నారు.

✦ఇంటింటా బీఎస్పీ విజయవంతం చేయాలి

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో సోమవారం నిర్వహించే ఇంటింటా బీఎస్పీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య కోరారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బదిలీలు, పదోన్నతి చేపట్టాలి

పెద్దపల్లిరూరల్‌: ప్రభుత్వం విద్యాశాఖలో ఎనిమిదేళ్లుగా పదోన్నతులు, ఐదేళ్ల కాలంగా బదిలీలు చేపట్టలేదని వెంటనే ఆ ప్రక్రియను అమలు చేయాలని డీటీఎఫ్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి కోరారు. పెద్దపల్లిలో ఆదివారం జిల్లాస్థాయి సమావేశం జరిగింది. బడిబాట, పఠనోత్సవంలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం, పదోన్నతి కల్పించకపోవడం సరికాదన్నారు. పీఆర్‌సీ కమిటీని నియమించాలని డిమాండ్‌ చేశారు. నాయకులు శ్యాం, రాంకిషన్‌రావు, సంతోష్‌రెడ్డి, షంషోద్దీన్‌, కిరణ్‌కుమార్‌, రవీందర్‌రెడ్డి, రాజమౌళి, మల్లీశ్వర్‌రావు, ప్రసాద్‌, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజకుమార్‌ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలకుర్తి: బసంత్‌నగర్‌ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలకు చెందిన 1993–94 బ్యాచ్‌ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 30ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆప్యాయంగా పలకరించుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.

రక్త కణాలు దానం


రక్తదానం చేస్తున్న యశ్వంత్‌గౌడ్‌

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్‌ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన రాజయ్యకు అత్యవసర పరిస్థితిలో ఆదివారం వైకే ఫౌండేషన్‌ సభ్యుడు రాష్ట్ర పీఆర్‌వో యశ్వంత్‌గౌడ్‌ రక్త కణాలు దానం చేశాడు. రాజయ్య అనారోగ్యం కారణంగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్‌ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాజయ్యకు ఓ ప్లస్‌ రక్తకణాలు తగ్గడంతో అత్యవసర పరిస్థితిలో కాలనీకి చెందిన వైకే ఫౌండేషన్‌ అధ్యక్షుడికి ఫోన్‌ ద్వారా సమాచారం అందించారు. వెంటనే జిల్లా ఇన్‌చార్జికి తెలపడంతో సమాచారం అందుకున్న ఫౌండేషన్‌ రాష్ట్ర పీఆర్‌వో యశ్వంత్‌గౌడ్‌ స్పందించి కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లి రక్తకణాలు దానం చేశారు. ఫౌండేషన్‌ అధ్యక్షుడు కండెం సురేశ్‌ మాట్లాడుతూ రక్తం, రక్త కణాలు ఎవరికైనా అత్యవసరమైతే 9866470788 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

డయల్‌100కు కాల్‌ చేస్తే వెంటనే స్పందిస్తాం


మాట్లాడుతున్న ఎస్సై విజేందర్‌

సుల్తానాబాద్‌రూరల్‌: సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, శాంతిభద్రతల పరిరక్షణకు డయల్‌ 100కు కాల్‌ చేస్తే వెంటనే స్పందిస్తామని ఎస్సై విజేందర్‌ అన్నారు. సుల్తానాబాద్‌ మండలంలోని భూపతిపూర్‌, ఐతరాజుపల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు అసాంఘిక కార్యకలపాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు అలాంటి పిల్లలపై శ్రద్ధ చూపాలన్నారు. ప్రస్తుతం సైబర్‌ క్రైం, నకిలీ విత్తనాలు, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఇలాంటి నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్పంచ్‌లు జమున, దేవమ్మ, శ్రావణ్‌, ఎంపీటీసీ విజయ, నాయకులు పాల్గొన్నారు.

కనులపండువగా పెద్దమ్మ బోనాలు


బోనాలతో మహిళలు

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో ముదిరాజ్‌ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ బోనాలు కనుల పండువగా నిర్వహించారు. మహిళలు బోనాలతో పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించారు. సర్పంచ్‌ ఈర్ల మల్లేశం, కందుల శ్రీనివాస్‌, చొప్పరి కొమురయ్య, బొమ్మెనవేని సతీశ్‌, నర్సయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

గ్రామాలకు నేరుగా నిధులిచ్చిన ఘనత బీజేపీదే


కేంద్ర పథకాలు వివరిస్తున్న బీజేపీ నాయకులు

కమాన్‌పూర్‌(రామగిరి): గడిచిన తొమ్మిదేళ్ల పాలనలో గ్రామపంచాయతీలకు నేరుగా నిధులిచ్చిన ఘనత బీజేపీ పార్టీదేనని బీజేపీ రామగిరి మండల ఇన్‌చార్జి ములుమూరి శ్రీనివాస్‌ అన్నారు. మహాజన్‌ సంపర్క్‌ అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న పథకాలపై బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకలు తొట్ల రాజు, పెద్దోళ్ల ఐలయ్య, తిరుమల్‌, శ్రీధర్‌, శ్రీకాంత్‌, రమేశ్‌, శ్రీనివాస్‌, చక్రి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటా బీజేపీ

మంథని: మహాజన్‌ సంపర్క్‌ అభియాన్‌లో భాగంగా ఆదివారం మంథనిలోని 11వ వార్డులో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, అసెంబ్లీ కోకన్వీనర్‌ రమేశ్‌, నాయకులు సదాశివ్‌, సంతోష్‌ ఉన్నారు.

భీమదేవరపల్లి బ్రాంచి చిత్రాన్ని ఆదరించండి


ప్రసాద్‌ ల్యాబ్‌లో మాట్లాడుతున్న కళాకారులు

గోదావరిఖనిటౌన్‌: తెలంగాణ గ్రామీణ ప్రాంత ప్రజల యాస, భాష ఇతి వృత్తం నేపథ్యంతో సాగే భీమదేవరపల్లి బ్రాంచి చిత్రం చిత్రాన్ని ఆదరించాలని, స్థానిక కళాకారుడు చెట్లపల్లి రాజనరేందర్‌ గౌడ్‌ స్వీయ నిర్మాతగా నిర్మించిన చిత్రం అని స్థానిక కళాకారుడు కల్లెపెల్లి రాజ్‌కుమార్‌ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్‌ పథకం, రూ.15లక్షల స్కీం వంటి కథాంశాలతో ఈ చిత్రం కొనసాగుతుందన్నారు. స్థానిక రాజేశ్‌ థియేటర్‌లో ప్రదర్శిస్తున్నారని, చిత్రాన్ని ప్రజలు ఆదరించి స్థానిక కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

ఓదెల–పెద్దపల్లి డబుల్‌రోడ్డుకు నిధులు మంజూరు

ఓదెల: ఓదెల నుంచి పెద్దపల్లి వరకు డబుల్‌ రోడ్డు నిర్మాణానికి రూ.36కోట్లు మంజూరైట్లు పెద్దపల్లి మార్కెట్‌ వైస్‌చైర్మన్‌ ఐరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషితో సీఎం కేసీఆర్‌ నిధులు మంజూరు చేశారని ఆయన చెప్పారు. 2018లో మేనిఫెస్టోలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఎట్టకేలకు నెరవేరిందని, దీంతో ఓదెల, కొలనూర్‌, కొత్తపల్లి, పెద్దబొంకూర్‌ గ్రామాల ప్రజల ఇక్కట్లు తొలగనున్నాయని తెలిపారు. ఇట్టి రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం, ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలి


రాస్తారోకో చేస్తున్న ముదిరాజ్‌ కులస్తులు

కమాన్‌పూర్‌: ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌ కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేస్తూ కమాన్‌పూర్‌ మండలం గుండారం వద్ద మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై ముదిరాజ్‌ కులస్తులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ఆకుల ఓదెలు, గోస్కుల కుమార్‌, కందుల బీమయ్య, జంగిలి గట్టయ్య, రాసకొండ పోశాలు, ఆకుల శ్రీనివాస్‌, గోస్కుల చంద్రయ్య, కందుల చంద్రయ్య, పిడుగు సతీశ్‌, గుర్రాల మహేశ్‌, పిడుగు సదయ్య, గోస్కుల సమ్మక్క పాల్గొన్నారు.

రూపాయికే బూడిద పంపిణీపై హర్షం

రామగుండం: ఇటుకల తయారీతో పాటు రోడ్డు నిర్మాణంలో లోతట్టును పూడ్చేందుకు వినియోగించే ఎన్టీపీసీ బూడిదను ఇటుక బట్టీల నిర్వాహకులకు ఉచితంగా పంపిణీ చేయాలని యాజమాన్యం పేర్కొందని ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన కుందనపల్లి మాజీ సర్పంచ్‌ మేకల సరస్వతీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత నెల ఎన్టీపీసీ పరిపాలన భవనం ఎదుట చేపట్టిన ఆందోళనలకు ఎన్టీపీసీ యాజమాన్యం స్పందించి రూపాయికే టన్ను బూడిద పంపిణీ నిర్ణయానికి వచ్చిందన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎన్టీపీసీ నిర్ణయంపై ఇటుక బట్టీల నిర్వాహకులకు కేవలం బూడిద రవాణా ఖర్చులు మినహా బూడిదకు ఎలాంటి రుసుము చెల్లించే అవసరం లేకపోవడంతో మట్టి ఇటుకల ధర గణనీయంగా తగ్గి సామాన్యులకు నిర్మాణ వ్యయం తగ్గనుంది.

నిరుద్యోగులను మోసగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

రామగుండం: మోసపూరిత హామీలు, ఉద్యోగావకాశాల పేరుతో నిరుద్యోగ యువతను మాయమాటలతో మభ్యపెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమొక్రసీ ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా కార్యదర్శి కె.రాజయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం అంతర్గాం మండల పరిధి పెద్దంపేటలోని భగత్‌సింగ్‌ భవన్‌లో పీవైఎల్‌ జిల్లా ఆరో మహాసభ నిర్వహించారు. పీవైఎల్‌ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ధర్మేందర్‌ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఇ.నరేశ్‌, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కె.జ్యోతి, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు చంద్రయ్య, వెల్తురు సదానందం, కొల్లూరి మల్లేశం, పైడిపల్లి రమేశ్‌ పాల్గొన్నారు.

రోడ్డునిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలం రాగినేడు నుంచి పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామాల నడుమ ఫార్మేషన్‌ రోడ్డు పనులను ఆదివారం మాజీ ఎంపీటీసీ మల్క కుమారస్వామి తదితర నాయకులు ప్రారంభించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ రూ.10లక్షలతో ఈ పనులు మంజూరు చేశారని కుమారస్వామి తెలిపారు. రాష్ట్ర పోలీస్‌హౌసింగ్‌ చైర్మన్‌ కోలేటి దామోదర్‌ గ్రామంలో శివాలయాన్ని అద్భుతంగా నిర్మించారని, ఈ గ్రామానికి పరిసర గ్రామాలతో రోడ్లను అనుసంధానం చేసేందుకు ఈ దారి ఉపయోగపడుతుందన్నారు.